శ్రీ

చింతామణి.

మాసమున కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౫.] రాజమహేంద్రవరము. మన్మథసంవత్సర ఆషాఢమాసము. [సంచిక. ౧.

కృతివిమర్శనము.

సునందనీపరిణయము:—బళ్ళారిమున సఫుకోర్టులో న్యాయవాదియగు మ-రా-శ్రీ కోలాచలం శ్రీనివాసరావు పంతులవారిచే రచియింపఁబడిన ‘దురాశాభంగ’మను అపర నామముగల ‘సునందనీపరిణయ’మను నవీనమైన తెలుఁగు నాటకము మాకార్యస్థానముఁ జేరినది. ఇది యైదంకముల నాటకము. ఇందలికథ రమ్యమై మనోహరముగా నుండును. దురాశకులోనయి కళింగదేశాధీశ్వరుని మంత్రియగు సుమతిచేఁ జేయఁబడిన దుష్కార్యములు చక్కఁగ వర్ణింపఁబడినవి. నాటకమునందుఁ బద్యములు దరువులు మొదలగునవి మెండుగనున్నవి. నాటకారంభమునందును నాటకాంతమునందును గల బంధవృత్తములచే నీకవి బంధకవిత్వమందు మిగుల ప్రౌఢిగలవాఁడని చూపట్టుచున్నది. ఈ నాటకమునందు శృంగారరసము ప్రధానమైనదిగా గానుపించుచున్నది. శైలి మృదువై నాతికఠినమైయున్నది. వలయువారు గ్రంథకర్తగారికి వ్రాసి పుస్తకములను తీసికొనవచ్చును. దీనివెల యొకరూపాయి. ఈ గ్రంథంబున నానావిధ వృత్తంబులు గానుపించుచున్నవి. గ్రంథకర్తగారి శైలి నుదాహరించుటకై కొన్నిపద్యంబుల నీక్రిందఁ బొందుపఱచుచున్నాము.

మ. మనుమేఘుండను వడ్డివర్తకుఁడు, తా భూలోక జీవాళికిన్
ఘనరూపంబున నప్పొసఁగి, మఱలన్నాలంబులో నీక యీ
మనుజుల్మోసము సేయ; ధూర్తుఁడగు నా మార్తాండునింబంపి, ము
న్గొని సేవించినయప్పు వడ్డి మొదలుంగోరాఁపు నత్యుగ్రుఁడై. తృతీయాంకము.

ఉ. అంగజ సంగరంబుల నవాంగనలందమిఁజూడ వాయువు
ప్పొంగుచు, గుబ్బసంపులకుఁ బోయిన, నాథుబుగాంచితాడనా
భంగురఘట్టనాది బహుభంగుల నేఁచుచు, ఘర్మనీరధిన్
గ్రుంగఁగ ముంచియెత్తివిడఁ, గూడె వనంబుల గూఢగామియై. తృ.

మ. హారిణంబుంచును, దోషజన్ముఁడహహా! హాలాహలంబాత్మలో
ధరియించున్, ఘనమార్గమంచు, బయలం దాఁదారు; మిత్రాగమం
బరయన్గానఁడు రాకఁగూడుఁ; గుజవర్గానందుఁడై నిక్కెడున్
సిరితోఁబుట్టినవానికీగుణము సంసిద్ధంబుగాదేభువిన్? తృతీయాంకము.

చ. భువినవిధేయసేవకునిఁ బ్రోచుట చెంగటఁ బాముఁ బెంచుటే,
యవినయపుత్రుఁ బెంచుటది యాకొనుబెబ్బులి నింటనుంచుటే,
సవతుల నింటనుంచుటది సౌఖ్యముల న్మెడఁబట్టి గెంటుటే,
తివిరి కృతఘ్నుసాకుటది తీపని హాలహలంబుఁ గ్రోలుటే. తృతీయాంకము.

గీ. ఓపికనుబాపు,బుద్ధినినూపు,సుఖము!నాఁపు,నురుపాపములఁగూర్పు,నోర్పు,నయము
బ్రాపుఁబెడఁబాపు,రూపునుమాపు,నార!!కోపమనురోగతాపంబుడాపవలదె?
పంచమాంకము.

చిత్రనళీయనాటకము.

బళ్ళారిమండల న్యాయస్థానమందలి న్యాయవాదియు, 'ఆంధ్రగీర్వాణ కర్ణాట కాంగిలేయ గీర్విశారదుండు' ననగు ధర్మవరము, రామకృష్ణమాచార్యులచే రచింపఁబడిన చిత్రనళీయమను నూతననాటకము మాకార్యస్థానము నలంకరించినది. ఇందలి కథాంశము నళదమయంతుల చరిత్ర. ఇం దైదంకములుగలవు. దరువులు బద్యములు మొదలగునవి మెండుగానున్నవి. శైలి సులభమై సర్వజనసామాన్య గ్రాహ్యమై యున్నది. గ్రంథకర్తగారు కన్నడభాషయందుగూడ కొన్ని నాటకములను వ్రాసియున్నట్టు పీఠికలో దెలియఁజేసియున్నారు. సరసవినోదినీ సభకై గ్రంథకర్తగారిరువది నాటకంబుల రచించియున్నారు. వీరిశైలి నుదాహరించుట క్రింద గొన్నిపద్యంబుల వ్రాయుచున్నారము.

శా. ఆనందంబు లభింప మేనఁ బులకల్బాష్పాశ్రువుల్పొంగగా
వేనోముల్ఫలియింపగంటిమి నళోర్వీనాథ చూడామణి
న్నానాభూప కిరీటసంఘటిత రత్నవ్రాత నిర్యాత శో
భానీరాజిత పాదపంకజుని మాభాగ్యంబు సామాన్యమే.

ఉ. కాంతదిగంతసంచయ వికాసితచంద్రవిభావిరాజితా
నంత యశస్సనాథుని నళావని నాథువరించినట్టి దు
ర్దాంత పతివ్రతామహిమధన్యను వెండియుఁ బెండ్లిసేయఁగా
నంతటి మూర్ఖజాతుఁడనె యంతటి వెఱ్ఱినె యంతద్రోహినే.

ఒడయనంబివిలాసము.

ఈ గ్రంథము నరసాపురము తాలూకాలోఁ జేరిన ఆచంట గ్రామముయొక్క స్థలపురాణము. ఇది అజ్జరపు పేర కవిగారిచే రచియింపఁబడినది. ఈ గ్రంథకర్త కాలమును నిర్ణయించుటకుఁ దగిన ఆధారములేవియు ప్రస్తుతమంతఁ గానరాకున్నవి. కొందఱి యభిప్రాయ మీగ్రంథకర్త బమ్మెర పోతరాజుగారి భావమఱిదియని యూహించుచున్నారుగాని అట్టియూహ కొన్నివిషయములను పట్టిచూడగా సరియైనదికాదని మాకుఁ దోచుచున్నది. గ్రంథకర్తశైలి మిగుల రమ్యమై రసవంతమైయున్నది. పాకము ద్రాక్షాపాకము. కథకూడ మిక్కిలి మనోహరముగా నుండును. ఈ గ్రంథ మిదివఱకు అచ్చుపడియుండలేదు. ఈమధ్యను ఆచంట సూర్యనారాయణరాజుగారిచే నచ్చొత్తింపఁబడి ప్రకటింపఁబడినది. ఈప్రతియందు దప్పులు మెండుగాఁ గానుపించుచున్నవి. వలయువారీగ్రంథము ఆచంట సూర్యనారాయణరాజుగారిపేర అత్తిలి గ్రామమునకు వ్రాసి తెప్పించుకొనవచ్చును. దీనివెల తొమ్మిది అణాలు.

'శారద'

అత్తిలిలో మహారాజశ్రీ ఆచంట సూర్యనారాయణరాజుగారిచేఁ బ్రకటింపఁబడుచున్న 'శారద' యను మాసపత్రిక మొదటిసంచిక మాకందినది. ఇదివిద్యార్థులయొక్కయు పాఠశాలోపాధ్యాయులయొక్కయు ఉపయోగార్థము ప్రచురింపఁబడుచున్నది. పేరుకూడ సార్థకనామమయ్యే యున్నది. ఈ శారదపత్రిక చిరకాలము వర్ధిల్లుఁగాత.

A. S.

ఉత్సాహము.

తే. మూలఁగూర్చుండి చింతాబ్ధి మునిఁగిమునిఁగి। వనటనందురి వందురి వనరివనరి
కాలకర్మ ఫలాకాంక్షలీల నోరు। తెఱచుకంటెను మేలుముందడుగుఁబోక.

తే. వ్యర్థమనఁబోకయెన్నఁడునవని దేహ। యాత్ర సల్పెడు నవ్వారలనుదినంబు
నెదురెదురఁబోవధృతిఁబూనియోలమిమిగుల। నెగడుదురుగాక పెఱవారు నెగడఁగలరె.

తే. కన్నుగలిగి మెలంగఁగఁ గలుగుదేని। నాలుకెడపక యాడింపఁ జాలుదేని
యడుగు గుడువంగవలసిన యెడనడలక। కడిమి యెడదనునిలుపంగఁ గలుగుదేని.

ఆ. వసుధవేనవేలు వైరులు పయిఁబడి। రైరియేని వారిఁ బోరలీల
గెలుతుసుమ్మినరుఁడ గెలుపేలరాదను। వాగలూరులకంటె బలులుగారె.

తే. కానముందంజ వేయుము కడఁగి సుస్థి। రుండవై సూటిగా నీదుత్రోవ నడుము
నీసిరియు విద్యతేజంబు నీసుకతన। నోరు వకకాల్లు ద్రేపెడు వారినుఱక.

తే. ఓటువడనంచు నిచ్చలు నుత్సహించి । పాటువడువాని సమ్యృద్ధి పాటవము
వడివడిన్ వాని యెవ్వనివారుపొడవ । డంగుమరుదాన నెల్ల యద్దమునఁతీఱు. ౬.

ఆ. అన్ననీదు బాల్యమందునఁ గౌమార । మందు యౌవనంబునందువార్ధ
కంబునందు నీవు కార్యముల్ సేయుచో । వ్యర్థమనకు మనెడి వాక్యమూను. ౭.

క. ఇడుమలు గుడిచెడు నత్తఱిఁ । గడుసుఖములు గుడుచుతఱిని గడఁకయెలర్పన్
నడుతుము మాకు జయముచే । పడుఁ గష్టము వ్యర్థమంచుఁ బలుకము సుమ్మీ. ౮.

మిణుఁగురుఁబురువు.

తే. అల్లదేయేటి యాచాయ ననుదినంబు । పవలుకంటికిఁ గనరాక పరిపరివిధ
ముల వెలుంగుచు రేలెల్ల నెలమిఁబ్రట్టఁ । దిరుగుచున్నది మిణుఁగురుఁబురువుగంటె.

తే. ఇందు దానిప్రయోజన మెట్టులున్న । మనకు రవి శశితారకలను సృజించి
మింటవెలుఁగంగఁజేయు నమ్మేటివిభుఁడు । దానికొలఁదికిఁ దగువెల్గు దయనొసంగె.

తే. అవనినిసుమంత కొలఁదిదియైన దీని । కాంతిరేయిటఁ దెరువరి కాలుదాయి
తగిలిపడకుండఁ జూపంగఁ దగును గాన । నక్కటా దీనినెన్నండు త్రొక్కఁబోక.

తే. తెరువరీ నీవునడిచెడు తెన్నుకన్ను । భ్రమయకరయుము జాగ్రదవస్థగలిగి
యనుచుఁ జెప్పంగఁ గాఁబోలు నల్లదివ్వె । యిచ్చె మనలకుఁ గరుణతో నీశ్వరుండు.

తే. దాని భగవంతుఁడేవెల్గ నానతిచ్చె । నానతిచ్చుట రిత్తగా దకటవాని
భావమెట్లున్న మదిశంక వదిలినరుఁడ । యెఱుఁగు మిదిదేవ నిశ్చయమ్మింతవట్టు.

బొండుమల్లె.

తే. అల్ల మీనాక్షి మధుప్రన కంపినట్టి । బొండుమల్లియ వానకు మెండుతడిసె
నల్ల తడిపెల్లు భారమై యకటతోఁపఁ । బువ్వు తనతలవాల్చెను ముద్దుదోఁప. ౧.

తే. దాని కడుపెల్ల నీరయ్యె దానిరేకు । లెల్లఁడడిసెను బెల్లుల్లసిల్లులతలఁ
గరముసొంపారుతోడి మొగ్గలనుబాసి । వచ్చితినటంచు నదియేడ్చు పగిదిఁదోఁచె.

తే. చింతఁ గన్నీరుమున్నీరుచేయు మల్లి । క యనుభవయోగ్యగాదైనఁ గరుణమాలి
పట్టి యాడించితిని బిట్టుబంతిఁబోలె । నంతపూనగ్గె తేకులు నకటరాలె. ౩.

తే. ఇట్టిదేసుమ్మి క్రూరులైయింపుఁ గొంద । అకటనెవ్వగఁ బొగిలెడు నట్టిమృదుహృ
దయుల రొడవారిదైన హృదయముపగులు । నంచునెంచక నాదగముంచువిధము. ౪.

తే. అల్లమృదు మల్లికను మెల్లనార్తునేనిఁ । గొండొకింపులు విభునొద్దఁ గులుకుఁగదవె
నేర్పుతో మెల్ల మెల్లఁ గన్నీటినొత్తఁ । బరగఁ జిఱునగ విగురొత్తవచ్చుఁగదవె.

తా - లక్ష్మీనరసింహరావు.